రాగం : తాళం : గానం :
రచన : డా|| తిరుమల శ్రీనివాసాచార్య సంగీతం : కె. రామాచారి

# 67. కలలే

ప || కలలే కోరుకుంటాను ఆ కలలే చేరుకుంటాను

కన్నుల తెరపై వెలిసే నను మిన్నుల తిన్నెల నిలిపే || కలలే ||

చ ||1 ఇసుకను కూడా మెత్తగ తాకి పసిడి పరాగము చేసి

సూదుల పొదుపుల బాధలుమాన్పి

దూది పాన్పులో దొరలించే || కలలే ||

చ ||2 లోకం చల్లిన బురదను చూసి – శోకంతో నా దరి చేరి

అలరులతో మెయి అల్లన తుడిచి

వలపు కొలనులో నను తేలించే || కలలే ||